
# అందని తీరాలు



రైల్వే ప్లాట్ ఫారాల మీద రైళ్ళు వస్తున్నాయి వెళుతున్నాయి. క్షణంలో జనంతో నిండి పోతున్నాయి. వేసవి కాలం - పెళ్ళిళ్ళ సీజన్ కావటంతో అదనంగా రైళ్ళు వేసినా, బోగీలు ఎక్కువ చేసినా చాలటం లేదు. జనంతో కిటకిట లాడిపోతున్నాయి అన్ని రైళ్ళు.

విశాఖపట్నం వెళ్ళే రైలు కోసం ఎదురు చూస్తూ ప్లాట్ ఫాంలో పెట్టె మీద కూర్చుంది జగదంబ. ఆవిడ ఎక్కవలసిన రైలు అరగంట లేటని తెలిసింది. నిరీక్షణ తనకి అలవాటే అన్నట్లు నిబ్బరంగా పెట్టె మీద కూర్చుంది జగదంబ. నెరసిన జుత్తు ముడుతలు పడ్డ శరీరం. పువ్వేసి ఓ కన్ను కనిపించకుండా పోయింది. ఓ కన్ను ముడిచి ఇంకో కన్నుతో చూట్టానికి అలవాటు పడిపోయింది. కాచి వడగాచిన జీవితానికి నిదర్శనంగా కళ్ళ కింద నలుపు ఛాయలు.

చెక్కిట చెయ్యి పెట్టుకుని రేకుపెట్టె మీద కూర్చున్న జగదంబకి ఎదురుగా "దొంగలున్నారు జాగ్రత్త. మీ సామానుకు మీరే బాధ్యులు" అన్న పెద్ద బోర్డు వ్రేలాడుతోంది.

"అత్తయ్యా. మెళ్ళో చంద్రహారం జాగ్రత్త." రైలు స్టేషన్‌కి వచ్చేముందు కోడలు వందసార్లు హెచ్చరించింది. "తను పోతే గొలుసు వచ్చేది ఆవిడకేగా? అందుకు" మనసులోనే అనుకుంది జగదంబ. "కోడలి ప్రేమ తనపై కాదు. గొలుసుపై కదూ?" జగదంబ మనసు మూల్గింది.

విశాఖపట్నంలో జగదంబ పెద్ద మరిది ఉన్నాడు. ఆయన కూతురు పెళ్ళి. అందుకని బయలుదేరింది జగదంబ. కొడుక్కి శెలవు దొరకలేదు. కోడలు టీచరు. ఇన్విజిలేషన్ వర్క్ పడింది. మనవలకి ఏవో ఎంట్రన్స్ పరీక్షలుట. అందుకని జగదంబ పెళ్ళికి వంటరిగా బయలుదేరింది.

జగదంబని బస్సు ఎక్కించటానికి పెద్ద మనవడు వచ్చాడు. ఎవరో స్నేహితుడు కనిపించాడు. దూరంగా టీ కొట్టు ముందు నిల్చుని మాట్లాడుతున్నాడు.

చెక్కిట చెయ్యి వేసుకుని కూర్చున్న జగదంబ ఉలిక్కి పడింది ఎదుర్గుగా గళ్ళ చొక్కా నల్ల ప్యాంటు, కాస్త జిబ్బి నెత్తితో వున్న ఓ నడివయసు మనిషి తదేకంగా జగదంబ కేసే చూస్తున్నాడు. "వీడూ విశాఖ వెళ్ళే బండి కోసమేనేమో. కాని అదే పనిగా తన కేసి చూడవలసిన అవసరం ఏమిటి? ఇందాకట్నుంచి తను గమనిస్తోంది. తనేమన్నా పడుచుపిల్లా?" జగదంబకి భయం వేసింది.

"అత్తయ్యా. గొలుసు జాగ్రత్త" కోడలు హెచ్చరిక జ్ఞాపకం వచ్చింది. "దొంగలున్నారు జాగ్రత్త" బోర్డు తాటికాయంత అక్షరాలతో ఎదురుగానే ఉంది.

"బహుశా వీడు దొంగ వెధవే కావచ్చు. ఆ జిబ్బి నెత్తి గళ్ళ చొక్కా... ఆ వెధవ చూపు....." అనుకుంటూ పయిట కొంగు భుజాల మీంచి బిగించి కప్పుకుంది. మెడ కనిపించకుండా బాగా ముందుకి లాక్కుంది. గొలుసు పైకి కనిపించకుండా జాకెట్టు లోపలికి తోసేసింది.

చేతికున్న నాలుగు బంగారు గాజులు

పెట్టెలోంచి తీసి ఎర్రటి పూలపూల మట్టి గాజులకి అటు ఇటు వేసుకుంది. పెళ్ళికెడుతున్నాను కదా అవి వేసుకుంది. ఆ దొంగ వెధవ కళ్ళుగాని తన ఒంటి మీద బంగారంపై పడలేదు కదా? తను ఒంటరిగా ప్రయాణం చేస్తున్నానని వెధవ కనిపెట్టలేదు కదా......?

జగదంబకి చెమట పట్టింది.

అసలే ఎండ వుడకకి చెమటగా ఉంది. ఈ దొంగ వెధవ భయంతో జగదంబకి చెమట మరింత ధారలుగా కారసాగింది. ఎదురుగా ఆ దొంగ వెధవ ఇంకా అలాగే చూస్తున్నాడు గుచ్చిగుచ్చి....

జగదంబకి ఒక్కడే కొడుకు. కూతుళ్ళు లేరు. భర్త మంచి ఉద్యోగం చేసేవాడు. కాని కొడుకు శంకరం పెళ్ళి అయిన ఐదేళ్ళకి అంటే పదేళ్ళ క్రితం వున్నట్లుండి ఇంట్లోంచి మాయం అయ్యాడు. ఉద్యోగానికి రాజీనామా చేసి డబ్బు తీసుకుని వెళ్ళిపొయ్యాడు. చివరి క్షణం దాకా ఈ విషయం మూడో కంటికి తెలియకుండా జాగ్రత్త పడ్డాడు. తప్పిపోవటమో ఇంకోటో కాదు. మరణించలేదు. బుద్ధి పూర్వకంగా కావాలనే ఇల్లు ఒదిలాడు. ఆయన ఆచూకి కోసం ఎంతో ప్రయత్నం చేశారు. పేపర్లో ప్రకటన వేయించారు అయినా జాడ లేదు.

జగదంబ భర్త పేరు సుందరగోపాలకృష్ణ పేరుకి తగినట్లే మంచి అందగాడు. ఆజాను బాహువు. అతని పక్కన జగదంబ ఈడు జోడుగ అనిపించదు. అయినా బాగా కావల్సిన దగ్గర సంబంధం అని పెళ్ళి చేశారు. సుందరయ్య వెళ్ళి పదిసంవత్సరాలు అవుతుంది. ఇంతవరకు అయిపు లేడు. ఇవ్వాళ వస్తాడు రేపు వస్తాడు అని శనా కాలం కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురు చూసింది. జగదంబ ఎంతో ఆశ పడింది. కాని ఆమె ఆశ నిరాశ అయ్యింది.

ఏళ్ళు గడుస్తున్న కొద్దీ ఇంక రాడని నిర్ధారణ అయింది. కొడుకు కోడలు బాగానే చూస్తారు. జగదంబ పేర్న పుట్టింటివారు ఇచ్చిన నాలుగెకరాల పొలం, ఒంటి మీద బంగారం ఉంది గడపదాటి నలుగురిలోకి ఎప్పుడు ఎక్కడికి వెళ్ళినా తేరిపారి చూస్తుంది జగదంబ. భర్త ఎక్కడన్న అగుపిస్తాడేమోనని. ఇంతవరకు ఆయన అగుపించలేదు. జగదంబ చూడటం మానలేదు. "ఏమిటో ఆపాటి ప్రేమ ఆపేక్ష తనకేగాని ఆయనకి లేకుండా పోయింది. తను పోయేలోగా ఆయన ఒక్కసారి కనిపిస్తే ఎంత బాగుంటుంది? పసుపు కుంకాలతో పచ్చగా....."

"అమ్మగారూ"

జగదంబ వులికి పాటుతో తల ఎత్తింది. ఆలోచన్ల నుంచి తేరుకుంటూ "ఎవరూ?" అంది.

ఎదురుగా ఆ గళ్ళ చొక్కా నల్ల పాంటుగాడు. జిబ్బి నెత్తి ముఖం మీద పడుతూ ఆ దొంగ వెధవలా... సరాసరి జగదంబకి చాలా దగ్గరగా వచ్చేసి ముఖంలోకి తేరిపారి చూస్తూ పలకరిస్తున్నాడు.

"ఇదేమిటి? నేను ఇలా ఏమారి పొయ్యాను?" అనుకుంటూ జగదంబ పయిట చెంగు మరింత మెడ మీంచి లాక్కుంటూ...

"ఏంటబ్బి ఏం కావాలి?" అంది కసురుతున్నట్లు.

వాడు మరింత ముందుకి వచ్చి ముఖంలోకి ముఖం పెట్టి చూస్తుంటే ఖంగారుతో లేచి నిల్చుంది.

"ఒరేయ్ రాముడూ" అంటూ మనవడ్ని కేకేసింది కాని దూరంగా మిత్రుడితో పరాచికాలాడుతున్న రాముడికి ఆ గోలలో రద్దీలో జగదంబ పిలుపు అందలేదు.


జగదంబ ఖంగారు చూసి ఆనడివయసు అబ్బి అన్నాడు. "అమ్మగారూ తమరి పేరు జగదంబగారు కదూ....."

జగదంబ ఖంగుతిన్నట్లు అయ్యింది.

"అవును" అంది ఆశ్చర్యపడుతూ. ఈసారి జగదంబ తేరిపారి వీడి ముఖంలోకి చూసింది ఆ పిలుపు ఎక్కడో విన్నట్లు వాడి ముఖం తెలిసిన ముఖంలా అనిపించింది.


"నేనమ్మా. వీరయ్యని. గుర్తు రాలేదా? బాబుగారి దగ్గర అదే మీ భర్తగారు సుందరగోపాల కృష్ణయ్యగారి దగ్గర కొన్నాళ్ళు ఆఫీసులో పనిచేశాను. చీపురుపల్లిలో.... ఆ తరువాత అయ్యగారికి బదిలి అయి వెళ్ళిపొయ్యారు. భోజనం క్యారేజి తీసుకెళ్ళటానికి వచ్చే వాడ్ని.....

## పూర్ సంజయ్



మాఫియా హీరో సంజయ్‌దత్‌ను చూస్తే బాలీవుడ్‌లోని వారు భయపడుతున్నారట. న్యూస్ పేపర్లలో, టీ.వీలో ఛోటాషకీల్‌తో అతనికి ఉన్న సంబంధాల గురించి తెలుసుకున్న తరువాత సంజయ్‌దత్‌ను చూసి అతని అభిమానులు, శ్రేయోభిలాషులు కూడా దూరంగా జరిగి వెళ్ళి పోతున్నారు. ఆ విషయమై సంజయ్‌ను అడిగితే 'నేను నిర్దోషిని. కావాలనే నన్ను ఈ ఉచ్చులోకి నేనంటే గిట్టనివారు లాగారు' అని తనని తాను సమర్థించుకుంటున్నాడు. పూర్ సంజయ్, (దొంగ దొంగతనం చేశానని ఒప్పుకుంటాడా? ఇదీ అంతే!)

## రాజేంద్రప్రసాద్ బిజీ



మల్టీనేషనల్ కంపెనీలు ప్రపంచంలో అతిపెద్ద మార్కెట్ అయిన భారతదేశంపై దృష్టిసారించడం సినిమా స్టార్స్‌కు వరంగా మారింది. థమ్స్అప్‌కు చిరంజీవి, పెప్సీకు పవన్ కళ్యాణ్ బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన విషయం తెలిసిందే. తాజాగా హాస్యచక్రవర్తి రాజేంద్రప్రసాద్ హచ్ సంస్థకు, భారత పెట్రోలియం విడుదల చేసిన స్పీడ్ పెట్రోలియంకు కూడా అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈవిధంగా రాజేంద్రప్రసాద్ బిజీ అయ్యాడన్నమాట.




**ఒంట్లో "శక్తి" సన్నగిల్లితే...?**

"భజనలూ" - "పూజలూ" చోటు చేసుకుంటాయి!

* * *

**"ట్రిక్ ఫోటోగ్రఫీ" దేనికి?**

తిమ్మిని "బొమ్మా" బొమ్మని "తిమ్మీ" చెయ్యడానికి!

* * *

**బంద్‌లూ - సమ్మెలూ ఎందుకు?**

నాయకుల బలం చాటుకోవడానికి!

* * *

**నాటకానికి "తెర" ఎందుకోసం కడతారు?**

ప్రేక్షకులు "చెప్పులు" విసురుతున్నప్పుడు దించెయ్యడానికి!

* * *

**సినిమాలలో "లవ్‌సాంగ్స్" దేనికి?**

హీరోగారి "బులబాటం" తీర్చుకోవడానికి!

* * *

**"వైద్యం" "వ్యాపారం"గా ఎప్పుడు మారుతుంది?**

వెక్కిళ్లకు కూడా "ఎక్స్-రే" తీసినప్పుడు!

* * *

**"రచ్చబండ" దేనికి?**

"రచ్చ" చేసుకుని, "మచ్చ" మిగుల్చుకోవడానికి!

* * *

**నేటి "జీవిత పరమార్థం" ఏమిటి?**

ప్రక్కవాడి నోట్లో "మట్టి" కొట్టి, మనం పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం చెయ్యడం!

* * *

**"వద్దు బావా తప్పు" చిత్రం తర్వాత వచ్చే "చిత్రం" యొక్క టైటిల్ ఎలా వుంటుంది?**

"వచ్చెయ్ బావా... ఫర్వాలేదు!"

* * *

**సినిమాకు "డైరెక్టర్" దేనికి?**

"జీరో"ని "హీరో"గా చెయ్యడానికి!

---

జగదంబ కళ్ళు మెరిశాయి.

"ఆ జ్ఞాపకం వచ్చింది. నువ్వా. బాగున్నావా వీరయ్యా. నీ పెళ్ళాం పేరు అంజమ్మ కదూ?"

"అవునమ్మా. తవరు బాగున్నారా అమ్మగారు"

"ఆఁ... అదే బాగులే"

"బాబుగారు ఉద్యోగం మానేసి ఎటో వెళ్ళి పొయ్యారని విన్నాను. నిజమేనా అమ్మగారూ..."

జగదంబ కళ్ళ నిండా నీళ్ళు వచ్చాయి.

"నిజమే వీరయ్యా. ఎక్కడికి వెళ్ళారో ఎలా ఉన్నారో ఆచూకి తెలియదు. మేం చెయ్యని ప్రయత్నం లేదు."

వీరయ్య కళ్ళు విచ్చుకున్నాయి. పెదాలు సాగదీస్తు అన్నాడు.

"మీరంతా ఏమనుకుంటున్నారమ్మా బాబు గారి గురించి" అనుమానంగా ఆవిడ కేసి చూశాడు.

జగదంబ కళ్ళు ఎర్రగా అయ్యాయి.

"అనుకుందికి వేరే ఏముంది వీరయ్యా మీకు తెలియంది ఆయన ఇల్లు వదిలి అయిపు లేకుండా పోతే మీరంతా ఏమనుకున్నారో మేము అదే అనుకున్నాము" అంది.

"అంటే.... బాబుగారు వేరే స్త్రీని పెళ్ళి చేసుకుని దూరంగా ...ఎక్కడికో.....కాపురం...."

"అవును."

వీరయ్య రెండు చేతులు జోడించాడు. "లేదమ్మగారు. మనం అందరం అనుకున్నట్లు అయ్యగారు సంసారి కాలేదు."

"మరి?"

"ఆయన సన్యాసి అయ్యారమ్మా"

"ఆఁ!?"

"అవునమ్మగారూ"

'నీ...నీ....కె...కె....లా....తెలుసు?' జగదంబ గొంతు ఒణికింది. నోరంతా తడి ఆరి పోతున్నట్లు అయ్యింది. ఊపిరి ఆడనట్టు ఉక్కిరి బిక్కిరి అయ్యింది. హఠాత్తుగా భర్త జాడ తెలిసేసరికి విపరీతమైన ఉద్విగ్నంగా అయ్యింది "నీ...నీకెలా తెలుసు వీరయ్యా"

"అయ్యగారికి వున్నట్టుండి ఆ రోజుల్లో... అంటే పదేళ్ళ క్రితం ఎవరో హిమాలయాల్లో వుండే సాధువుతో పరిచయం అయ్యిందట. తన వెంట వస్తే మంత్రం ఉపదేశిస్తానన్నారట ఎందుకో అయ్యగారి బుద్ధి అటు మళ్ళిందట. ఇంట్లో చెప్తే మీరంతా ఒప్పుకోరని గుట్టు చప్పుడు కాకుండా ఉద్యోగం మానేసి ఆయన వెంట వెళ్ళిపొయ్యారట"

"ఆఁ... అల్లాగ? నీకెలా తెలుసు? మరి మాకు ఈ విషయం ఎందుకు చెప్పలేదు?"

"నాకు ఈ విషయం పది రోజుల క్రితమే తెలిసిందమ్మగారు"


"ఆఁ.... అ....దేమిటి?"

"అవునమ్మగారు. నా కొడుకు సిపాయి. ఢిల్లీ అవతల హిమాలయాల దగ్గర బార్డర్సులో ఉంటాడు. వాడు రమ్మంటే చూద్దాం అని నేను

# టెన్షన్ - టెన్షన్

ఈ రోజుల్లో ఎవరిని కదిపినా టెన్షన్‌కు గురవుతున్నారనే మాట స్పష్టంగా వినిపిస్తుంది. ఈ బిజీ ప్రపంచంలో ప్రతిదీ అర్జంటు. అసలు మనిషి ఇంత తీరిక లేకుండా పోవడానికి కారణం ఆలోచనా దోరణిలోనే ఉంటుంది. ఏదైనా సమస్య వస్తే దాన్ని పరిష్కరించడానికి కూల్‌గా ఆలోఛించాలికాని అధైర్య పడితే సమస్య పరిష్కారంకాదు కదా? అలాగే ప్రతి రోజు ఉదయం మొదలుకొని రాత్రి పడుకునే వరకూ సమస్యలు లేని ప్రాణి ఉండదంటే అతిశయోక్తికాదు. ఈ నవనాగరిక ప్రపంచంలో రోజుకో వింత జరుగుతూనే వుంటుంది. అలాగే మనిషి జీవితంలో ఏదో ఒక సమస్య తలెత్తుతునే ఉంటుంది. తల్లి కడుపులో ఉన్నప్పటినుండి కాటికి చేరే వరకు ఉంటాయి ఈ సమస్యలు. సమస్యకు పరిష్కారము తప్పకుండా వుంటుంది.

అసలు సమస్యలు ఉంటేనే కదా మనం ఆలోచిస్తాము. ఆలోచనకు మూలం సమస్యా? కాదు. ఆలోచనలు మెదడు ఉన్న ప్రతి జీవికీ ఆలోచనా పరిజ్ఞానం వుంటుంది. జీవితమంటేనే సాలెగూడులాంటిది. అందులో చిక్కుకున్న తర్వాత సమస్యలు రాకుండా ఎలా ఉంటాయి? ఆదే జీవితచదరంగం. ఈ టెన్షన్ అనేది పదేళ్ల బాలుడి దగ్గరనుండి 60 ఏళ్ల ముదుసలివరకు వ్యాపించిన అంటు రోగం. అబ్బా టెన్షన్‌గావుంది నన్ను మాట్లాడించకు అంటారు కొందరు. ఇంకొందరు అబ్బా ఆలోచించి ఆలోచించి చిరాగ్గా, టెన్షన్‌గా వుంది. ఇప్పుడు నన్ను మాట్లాడించకు అంటారు. అసలు సమస్యకు పరిష్కారం ఏమిటి? అసలు సమస్య ఏమిటి? ఆ సమస్య ఎందుకు వచ్చింది అని ఆలోచించాలి కాని సమస్యను ఇంకా పెద్దది చేసి భూతద్దంలో నుండి చూస్తే అది నిజంగా పెద్దదిగానే కనబడుతుంది. అందుకే డాక్టర్లు చెబుతూనే వుంటారు- టెన్షన్ పడకండి కూల్‌గా, స్థిమితంగా ఉండాలి, మనసులో ఎలాంటి ఆలోచనలు లేకుండా ప్రశాంతంగా ఉంటే ఏలాంటి విపరీత ధోరణులు రాకుండా మనసు ప్రశాంతంగా, ఆహ్లాదంగా ఉంటుంది అని మనసు మన అధీనంలో ఉండాలి కానీ మనం మనసు అధీనంలో ఉండకూడదు. అందుకే అంటారు పెద్దలు దేనికీ బానిసవకు, ఒకవేళ దేనికైనా బానిస అయితే అది నిన్ను దహించివేస్తుంది. ఎలాంటి అలవాట్లయినా మనిషి నిర్దిష్టమైన రీతిలో అదుపు చేసుకోగలిగే స్థితిలో ఉండాలి. తప్పే అదుపు తప్పె మార్గంలో నడవకూడదు. అలా ఉంటే లేనిపోని సమస్యలు ఆటోమేటిగ్గా వస్తాయి. అప్పుడు మనసు స్థిమితంగా ఉండదు అంటే టెన్షన్... టెన్షన్ అదే వద్దనేది. మనం ఉన్నంతలో మన పరిధిలో ఉంటే ఎలాంటి సమస్యలు రావు అలాంటప్పుడు మనసు ప్రశాంతంగా ఉంటుంది. కనుక టెన్షన్ అనేది



ఉండదు కదా? ఈ బిజీ లైఫ్‌లో కూడా మనం ప్రశాంతంగా ఉండాలంటే మన అలవాట్లు కూడా సక్రమంగా ఉండాలి అలా అయితే మనసు కంట్రోల్‌గా ఉంటే ఆటోమేటిక్‌గ్గా టెన్షన్ ఉండదు కనుక, ప్రతి వ్యక్తీ ఉన్నంతలో తృప్తిగా ఉంటే తప్పకుండా ఈ టెన్షన్ అనే పదానికి అర్థం లేకుండా చేయవచ్చును.

**- దూడము నర్సింగ్‌రావు**

ఆఫీసుకి శెలవు పెట్టి ఎల్.టి.సిలో వెళ్ళాను. హిమాలయాలు దగ్గరంటే చూట్టానికి వెళ్ళాను. అక్కడ ఒక సాధువుల మఠంలో మందరయ్యగారు కనిపించారు. వాళ్ళంతా హిమాలయాల్లో తిరుగుతూ ఉంటారట. ఏవో మంత్రం తంత్రం సాధించారుట. ఇంకా ఏదేదో చెప్పారు. నాకర్థం కాలేదమ్మగారు. ఇప్పుడు వాళ్ళ సాధువుల బృందం అంతా కలిసి మానస సరోవరం యాత్ర వెడుతున్నారుట. అయ్యగారు సాధువు అయ్యారమ్మగారూ."

"ఆఁ!?"

"అవునమ్మా - నేనే ఆయన్ని ముందు గుర్తు పట్టాను. తరువాత ఆయన నన్ను గుర్తు పట్టారు. నాకు ముందు నుంచి దమ్ముబ్బస రోగం. ఆ చలికి ఇంకా ఎక్కువైంది. బాబుగారే ఏదో వేరు ఇచ్చారు. దాని కషాయం తాగమన్నారు. రోగం తగ్గిందమ్మా రెండు దినాలకే గుణం వచ్చింది. ఇంకా తాగుతున్నాను. మండలం దినాలు తాగమన్నాడు. అయ్యగారు సాధువు అయ్యారమ్మా."

"ఆఁ.... నిజమా వీరయ్యా"

"నిజమే అమ్మగారూ. మానస సరోవర యాత్రకి నేనుండగానే వాళ్ళంత బయలుదేరారు. కొన్ని నెల......"

వీరయ్య ఇంకా ఏదో చెప్తూనే ఉన్నాడు.

కాని జగదంబకి అవ్వేమి వినిపించటం లేదు.

చెమటతో ఒళ్ళంతా తడిసి పోయింది

కళ్ళు గంగా ప్రవాహం అయ్యాయి.

ఊపిరి ఆడనట్లు ఒక్క క్షణం ఏదో ఉక్కిరిబిక్కిరి ఉద్విగ్నత.

"ఒరేయ్ రాముడూ" అంటూ మనవడ్ని గావు కేక పెట్టింది. "నేను విశాఖపట్నం వెళ్ళటం లేదురా. హిమాలయాలకి వెళ్ళాలి మీ తాతగారు..... దగ్గరకి. ఓ టిక్కట్టు తీసుకో....."

ఏదేదో సంధి మాటల్లా మాట్లాడుతూ ఉద్వేగంగా నిలువునా విరుచుకు పడిపోయింది.

"అయ్యయ్యో... అమ్మగారూ" అంటూ వీరయ్య చేతులు చాచి జగదంబ కింద పడకుండా పట్టుకుని జాగ్రత్తగా నేలమీద పడుక్కో పెట్టాడు.

అక్కడికి పరిగెత్తు కొచ్చిన రాముడు

"నాన్నమ్మా..." అంటూ ఆవిడ్ని కదిలిస్తు పిలుపు మీద పిలుపు వేస్తున్నాడు.

అప్పటికే జగదంబ కళ్ళు తేలేసింది.

"అయ్యో హార్ట్ అటాక్ కావచ్చు. డాక్టర్ని పిలవండి" చుట్టూ మూగుతున్న జనంలోంచి ఎవరో అన్నారు. రాముడి స్నేహితుడు వెళ్ళి రైల్వే డాక్టర్ని పిలుచుకుని వచ్చాడు.

కాని జగదంబ గుండె ఆగి చాలా సేపు అయ్యింది. ఆమె శరీరం లోంచి లేచిన 'హంస' రెక్కలు సాచుకుని అనంతంలోంచి హిమాలయాల దిశగా ఎగరసాగింది.